తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
07 ఫిబ్రవరి 2026
పేజీలు : 12



# దశాబ్దాలుగా అమీరాబాద్‌లో

# అందని ద్రాక్షగా పంచాయతీ భవనం

- బీసీ భవనంలో కొనసాగుతున్న పంచాయతీ విధులు
- శిథిలమై ప్రమాదకరంగా మారిన బీసీ భవనం







**న్యాల్ కల్, ఫిబ్రవరి 06, (జనం సాక్షి) :** గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ భవనం ఎంతో అవసరం. పార్టీలు, కుల, మత, వర్గాలకతీతంగా తమ తమ సమస్యలను విన్నవించి పరిష్కరించేందుకు స్థానిక ప్రజానికం గ్రామ పంచాయతీకి రాకపోకలు సాగించడం సర్వసాధారణం. ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగాలు మారుతున్న మారుమూల గ్రామాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు పల్లె ప్రజానీకానికి అందరి ద్రాక్షగా మారింది. అమీరాబాద్‌లో రెండు దశాబ్దాలుగా అందని ద్రాక్షగా పంచాయతీ భవనం మండలంలోని అమీరాబాద్ గ్రామంలో ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ భవనం నేటికీ అందని ద్రాక్షగా మారింది. దాదాపు 400కు పైగా కుటుంబాలు నివాసముండే గ్రామంలో ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ భవనం లేని కారణంగా.. గత రెండు దశాబ్దాలకు పైగా బీసీ సామాజిక భవనంలో పంచాయతీ కార్యాలయాన్ని నెట్టుకు వస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన బిసి సామూహిక భవనం శిథిలమై పెను ప్రమాదకరంగా మారింది. గోడపై పెచ్చులు ఊడి పడుతున్నాయి. తాజాగా నూతన సర్పంచిగా విధుల్లో చేరిన సర్పంచ్ అర్చన.. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానికులతో సమావేశానికి ఏర్పాటు చేసేందుకు తరచుగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని, గ్రామ సమస్యలను విడతల వారీగా పరిష్కారమయ్యేలా ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6(జనం సాక్షి):
నారాయణ పేట జిల్లాలో టీజీ ఎంఐఎస్ డీసీ ఏజెన్సీ చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. రూ. 34 కోట్లతో చేపట్టిన 150 పడకల మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆ తర్వాత నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీ పంలోని సింగారం మలుపు దారి వద్ద వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు 90 శాతం పనులు పూర్తయిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. రూ. 8.50 కోట్లతో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌లో డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను నెల లోపు పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. అనంతరం రూ. 26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలం లోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల,జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ. 40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ (మదర్ చైల్డ్ హాస్పిటల్) నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను మిగతా 5లో..

# మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 06(జనం సాక్షి): ఈనెల 11వ తేదిన మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు భద్రపరిచే (స్ట్రాంగ్ రూమ్స్), ఎన్నికల అనంతరం ఈ నెల 13 న లెక్కింపుకు సంబంధించి లెక్కింపు కేంద్రాలను పాలమూరు యూనివర్సిటీ నందు ఏర్పాటు చేశారు. ఈ లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను శుక్రవారం మిగతా 6లో..

# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 6 ( జనం సాక్షి)** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది మిగతా 6లో..

# బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి



- చెంచు సంప్రదాయాలతో బౌరపూర్ జాతర ఘనంగా నిర్వహించాలి
- ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర
- జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

అచ్చంపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి): బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ బౌరాపూర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన మిగతా 7లో..



## నాలుగో వార్డ్ అభ్యర్థిగా గెలిపించండి

**- సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతా : నాలుగో వార్డ్ అభ్యర్థి రాథోడ్ జైపాల్**

**తూప్రాన్ ఫిబ్రవరి 6 ( జనం సాక్షి):::** నాలుగో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పొడి చేస్తున్నాను గెలిపించండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని నాలుగో వాడు బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి రాథోడ్ జైపాల్ తెలిపారు. వార్డుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ హాయంలో తూప్రాన్ ను అభివృద్ధి చేసిందని తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హోటల్ హామీ ఇస్తున్నారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. నాలుగో వార్డ్ ఎస్ టి కి కేటాయించడంతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటి జగదీశ్వర్‌కు వార్డు ప్రజల బ్రహ్మారథం




**జనం సాక్షి ఫిబ్రవరి 6 నర్సాపూర్**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చౌటి జగదీశ్వర్‌కు వార్డు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో 8వ వార్డులో జగదీశ్వర్ అభిమానులు కార్యకర్తలు గడపగడప తిరుగుతూ ప్రతి ఓటరు ను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా జగదీశ్వర్ మాట్లాడుతూ 8వ వార్డును అందంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ నర్సింలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 06 :** వీరన్నపేట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.10 లక్షల నిధులతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఎలికట్టె శైలజ శివశంకర్ మాట్లాడుతూ.. మన పిల్లల భద్రత, భవిష్యత్తు కోసం ప్రహరీ గోడ నిర్మాణం చేయడం నాకు ఎంతో సంతోషం, గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బంగారిగళ్ల కిరణ్, వార్డు సభ్యులు, స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో చేరిన పటాన్చెరు కాంగ్రెస్ నాయకులు



**పటాన్చెరు ఫిబ్రవరి6(జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.



# బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఓటు వేయాలి

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 06 :**
పట్టణంలోని 6వ వార్డు బండపల్లి, 8వ వార్డ్ యాదవనగర్ మున్సిపల్ వార్డుల ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లను గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యర్థి పార్టీలు అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తూ అమలు కాని హామీలతో తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తన సొంత నీలిమ హాస్పిటల్‌లో గత రెండు సంవత్సరాలుగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నానని, రాబోయే మూడు సంవత్సరాలు కూడా ఈ సేవలు కొనసాగిస్తానని తెలిపారు. పేద ప్రజలు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న సందర్భాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు అందిస్తున్నామని, నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్సల కోసం ఎల్ఓసీ లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఉచిత వైద్యం అందిస్తానని చెప్పి ఆ హామీని ఆచరణలో చూపిస్తున్నానని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కల్యాణ లక్ష్మి, తులం బంగారం పొందిన వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలనీ, అవి పొందని వారు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని వ్యాఖ్యానించారు.

మహిళా భృతి రూ.2500 పొందిన మహిళలు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, భృతి పొందని మహిళలంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే చదువుకునే విద్యార్థులకు స్కూటీ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అందని మహిళలంతా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పట్టణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక కమ్యూనిస్టు 100 మందితో సమానం




**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**
**సీపీఐ కౌన్సిలర్ అభ్యర్థి నరేష్ గెలుపుకై**
**ఇంటింటా ప్రచారం**

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 06 :**
చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 11వ వార్డు సీపీఐ కౌన్సిలర్ అభ్యర్థి రామగళ్ల నరేష్ ను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అందె అశోక్ ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించి మాటాడుతూ కమ్యూనిస్టులు ఒక్కరు ఉన్నా 100 మందితో సమానం అని అన్నారు. చదువకున్న విద్యావంతుడిగా ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారిని, ప్రజల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు పార్టీ నాయకున్ని గెలిపించుకోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో “కంకి కొడవలి” గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నంగి కనకయ్య, సుంకోజు రజిత, ముస్త్యాల కనకబాబు, నంగి సత్తయ్య, గజ్జల సురేందర్, బూరుగు అశ్విని, రమేష్,ఎల్లయ్య, కృష్ణ, మల్లేశం, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస**



**సదాశివపేట ఫిబ్రవరి 6(జనం సాక్షి)**
వార్డు ప్రజలు తనని ఆదరించి గెలిపిస్తే 12వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస అన్నారు. శుక్రవారం పట్టణంలో 12వ వార్డులో విస్తృత ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ అభ్యర్థి చీల మానస తో కలిసి ఇంటింటి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు లో విఫలమైందని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. వార్డ్ ఇంచార్జి రాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పీవో, ఏపీవోలదే కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 (జనం సాక్షి): మున్సిపాలిటీ ఎన్నికలలో పివో ఏపీఓల పాత్ర కీలకమని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం మక్తల్ మున్సిపాలిటీకి కేటాయించబడిన పీవో,ఏపీ వోలకు మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో పనిచేసిన అనుభవంతో మున్సిపాలిటీ ఎన్నికలను కూడా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను జరిపించాలని, పీవోలు హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి అందులోని నియమ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం వరకే ముగిసిందని, వెంటనే ఓట్ల లెక్కింపు ఉండేదని, కానీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపునకు మధ్యలో ఒక రోజు గ్యాప్ ఉంటుందని ఆమె తెలిపారు. కాగా శుక్రవారం నాటి శిక్షణకు కొందరు పీవోలు, ఏపీవోలు నిర్ణీత సమయంలో హాజరు కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి ఈ నెల 7,8 తేదీలలో వారి వారి మున్సిపాలిటీ కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, ఇంజినీర్,మేనేజర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థికసహాయం

**నంగునూరు ఫిబ్రవరి 6 (జనం సాక్షి)**

నంగునూర్ మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన బొల్లు కనకయ్య మరణించిన విషయాన్ని సిద్దన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేయగా, వెంటనే స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి మృతుడి కుటుంబానికి రూ. 5,000/- ఆర్థిక సహాయం పంపించారు. అట్టి ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ సంగు పురేందర్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ముత్యాల వెంకటస్వామి,గ్రామ ప్రజలు కచ్చగొని నర్సింలు, బొల్లు సంపత్,సంజీవ్, రవి, రాజారాం,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి**

**సదాశివపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి)**

23వ వార్డ్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. శుక్రవారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలు దీవించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తులసి,అర్జున్ గౌడ్, చిక్కుల మల్లేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ:10 లక్షలతో పాఠశాలకు ప్రహరి నిర్మాణ పనులు ప్రారంభం



**న్యాల్ కల్, ఫిబ్రవరి 6, (జనం సాక్షి) :** మండలంలోని చినిగేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరి నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను, జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల్లో భాగంగా రూ:10 లక్షలతో చేపట్టనున్న ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్, పాఠశాల అధ్యక్షురాలు నర్సమ్మ, మండల పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ అధికారి మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుభినా, గ్రామ పంచాయతీ కార్యదర్శి మమ్మద్ గౌస్, తదితరులు పనులను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి, న్యాల్ కల్ సహకార సంఘం మాజీ చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామిలతో కలిసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అధికార పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి,శంకర్ రెడ్డి, హాజి పాటిల్, వెంకన్న, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన పలువురికి స్థానిక సర్పంచ్ సత్కరించారు.

# దర్గాను దర్శించుకున్న రెవెన్యూ అధికారులు

**- ముగిసిన న్యాల్ కల్ జాతరోత్సవాలు**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 06, (జనం సాక్షి) :** మూడున్నర శతాబ్దాలకు పైగా అత్యంత ఘనంగా జరిగే న్యాల్ కల్ ధర్గోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. చివరి రోజు జాతరోస్తవాల్లో భాగంగా స్థానిక తహసిల్దార్ ప్రభువులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక భక్తులు బీర్ గైబ్ సాహెబ్ దర్గాను దర్శించుకున్నారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 6 వరకు ఉత్సవ నిర్వాహక అధ్యక్షుడు యూనస్ ఖాన్, భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. దర్గాను దర్శించుకున్న వారిలో భీమ్ సింగ్, ఖాసిం, మక్సుద్, సురేష్, మల్లేష్, తదితరులు ఉన్నారు.





# 19 వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- బిఆర్ఎస్ అభ్యర్థి బరాడి రేణుక శివ**

**సదశివాపేట పిబ్రవరి 07( జనం సాక్షి**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 19వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి బరాడి రేణుక శివ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు వార్డు ప్రజలు దీవించి గెలిపిస్తే సేవకురాలుగా ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డును ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి

**- 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రోజా నాగరాజ్ గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి)



గతంలో తాను వార్డులో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రోజా నాగరాజు గౌడ్ అన్నారు. వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చేయి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలు తనను గతంలో ఆదరించి గెలిపిస్తే వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు మరోసారి అవకాశం కల్పించి గెలిపిస్తే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 12వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**- బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస**

సదాశివపేట ఫిబ్రవరి 6(జనం సాక్షిన్యూస్)

వార్డు ప్రజలు తనని ఆదరించి గెలిపిస్తే 12వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస అన్నారు. శుక్రవారం పట్టణంలో 12వ వార్డులో విస్తృత ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ అభ్యర్థి చీల మానస తో కలిసి ఇంటింటి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు లో విఫలమైందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి రాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

**- తిమ్మాయిపల్లి సర్పంచ్ చేర్యాల రాజు**

నంగునూరు ఫిబ్రవరి 6(జనం సాక్షి)
పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిశీది అని సర్పంచ్ చేర్యల రాజు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి ఎన్ ఆర్ జి ఎస్ నుండి 10 లక్షలు రూపాయలు సాంక్షన్ కావడం జరిగింది. శుక్రవారం రోజు సర్పంచ్ చేర్యాల రాజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్ కుమార్, ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, మాజీ సర్పంచ్ ఎల లత , గ్రామస్తులు కనుక స్వామి, చట్టబోయిన లింగం , పుట్ట ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధికి కృషి చేస్తా

**- కాంగ్రెస్ అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్**



సదాశివపేట ఫిబ్రవరి 6(జనం సాక్షి)
వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ 8 వార్డు అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం 8వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చెయ్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. 30 ఏళ్లుగా తమ కుటుంబం ప్రజాసేవలో ఉంటూ, ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీవించి గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తా

**- క్రాంతి కిరణ్**

జనం సాక్షి ఫిబ్రవరి 6 నర్సాపూర్
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి క్రాంతి కిరణ్ వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో 10వ వార్డులో గడపగడప తిరుగుతూ ఓటరును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ దీవించి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని అన్నారు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులు చేయిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ గుప్తా సురేష్ నాయక్ కుమ్మరి సురేష్ షణ్ముఖ చారి తదితరులు పాల్గొన్నారు.



# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఐసిడిఎస్, సిడిపిఓ, సూపర్వైజర్లకు**

**మల్లేశ్వరికి సమ్మె నోటీస్**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్**




మక్తల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
మక్తల్ పట్టణ కేంద్రంలో శిశు సంక్షేమ అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్, సిడిపిఓ, సూపర్వైజర్లకు మల్లేశ్వరి కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక, విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాలు స్థానంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21 న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు పెంచాలని తదితర డిమాండ్లపై కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలుకై ఫిబ్రవరి 12న పోరుబాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు, నాయకురాలు ఎస్ మంజుల, యూనియన్ జిల్లా నాయకురాలు రాధిక, శ్రీలత, నరసింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



**- ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య**

ఊర్కొండ ఫిబ్రవరి 06, (జనం సాక్షి)
గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ సర్పంచ్ అధ్యక్షతన రాబోయే వేసవిలో ప్రజలు ఎలాంటి త్రాగునిటి సమస్యలు కలుగకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, రిపేరు చేయాల్సిన బోర్ మోటార్లు ఏమైనా ఉంటే వాటిని రిపేరు చేయించుటకు, పైపు లైన్ లీకేజిలు బాగుచేయించుటకు, హ్యాండ్ పంపులు రేపేరు చేయించుటకు, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయుటకు లీజ్ బోర్లు మాట్లాడుకొని సూచనలు చేయడం జరిగింది. గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా పరిశుభ్రతతో ఉంచుటకు చర్యలు తీసుకొనుటకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ రోహిత్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, హౌసింగ్ ఏ.ఈ కిరణ్ , గ్రామ సర్పంచ్ ఓర్స్ అలివేల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ , మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మక్తల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
మక్తల్ పట్టణ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. 5 బ్లాకుల్లో చేపట్టాల్సిన నిర్మాణ పనులు ప్రస్తుతం మూడు బ్లాకుల వరకే కొనసాగుతున్నాయని, మిగతా రెండు బ్లాకుల పనుల్లో వేగం పెంచాలన్నారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు జరగాలని సూచించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్ ను ఆమె పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో ఇటీవలే మంత్రి వాకిటి శ్రీహరి భూమిపూజ చేసి ప్రారంభించిన రూ.200 కోట్ల వ్యయం గల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులను తొందరగా ప్రారంభింపచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఎస్ఐడీసి ఈ ఈ వేణుగోపాల్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కాంగ్రెస్‌తోనే గ్యారెంటీ

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ తోనే గ్యారెంటీ అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ముమ్మర ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పలు డివిజన్లలో గడప గడపకు ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన సాగుతోందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళు న్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని, అర్హులైన అభ్యర్థులను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి అందుతున్న గ్యారెంటీ పథకాలను చూసి హస్తం గుర్తుకే ఓటెయ్యాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్చర్ల కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, గంగాపూర్ సర్పంచ్ గిరి యాదవ్, నాయకులు అశోక్ యాదవ్, గోప్లాపూర్ యాదయ్య, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి... అభివృద్ధి చేస్తా

## ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం

సదాశివపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి) ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులో నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెండ్లికి రూ. 25,000 రూపాయలు, ఆడబిడ్డ పుడితే రూ. 10,000 రూపాయలు,మంచినీటి సౌకర్యం, సీసీ



రోడ్డు లు, సిసి డ్రైన్ లు,వీధి దీపాల ఏర్పాటు, వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పెబ్బేరు పుర పీఠంపై కాంగ్రెస్ జెండా ఖాయం

## ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి

పెబ్బేరు ఫిబ్రవరి 6 (జనం సాక్షి) కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కోరారు. జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెబ్బేరు ఆరవ వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుసుమను రెండవ వార్డ్ అభ్యర్థి, సుమిత్ర మూడో వార్డు అభ్యర్థి వెంకటరమణ, నాల్గవ వార్డు అభ్యర్థి జములమ్మ , ఐదవ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి శివ ఆరవ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణను అఖండ మెజారిటీతో గెలిపిం చాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణం లోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణ ంలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటుని ఆయన అన్నారు. పెబ్బేరు పట్టణంలో పదేళ్ల బిఆర్ఎస్ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాల లోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ



పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేం దర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పార్టీలను నమ్మకండి మోసపోకండి

అలంపూర్, ఫిబ్రవరి 6(జనం సాక్షి): రాజకీయ ప్రయాణంలో తమ స్వార్థాల కోసం పబ్బం కడుక్కునే కొత్త పార్టీలను నమ్ముకుని మోసపోవద్దని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,ఎమ్మెల్యే విజయుడు అన్నారు. వడ్డేపల్లి ఎన్నికల సందర్భంగా వారు రోడ్ షో నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడారు. పూటకు ఒక పార్టీ మారే నాయకుల వల్ల అభివృద్ధి జరగదని కేవలం వారి కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అలాంటి వారిపై ప్రజలు నిగా పెట్టి ఓటు వేయాలన్నారు. ఇసుక దందాలు భూ కబ్జాలు నిత్యకృత్యంగా మారాయని వాటిని అధికార పార్టీ నాయకులే దారుణం అన్నారు. ఇదిలా ఉండగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో కొత్త పార్టీ ఒకటి దాని ద్వారా ప్రజలకు ఒరిగేదేమీ లేదని గతంలో వారి వల్ల వ్యాపారులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. మరొకసారి వారికి అవకాశం ఇస్తే వ్యాపారులను దోపిడీ చేసుకోవడమే కాక అనుమతుల పేరుతో మున్సిపాలిటీ ప్రజలను వేధించుకుని డబ్బు సంపాదనే ధ్యేయంగా బెదిరింపులకు కూడా పాల్పడతారని అన్నారు. అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి జరగడమే గాక ఎలాంటి అక్రమాలు జరగవు అని హామీ ఇస్తున్నామన్నారు. అవసరమైతే



మున్సిపాలిటీ ప్రజలు నేరుగా సంప్రదించవచ్చని వారి నాయకుల పైన చర్యలు తప్పవని తాము పని చేస్తున్నామని అన్నారు.



# ఒకసారి అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేద్దాం ఐజని అభివృద్ధి చేద్దాం

అలంపూర్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 18 వార్డు అభ్యర్థి శైలజ డాన్ వీరన్నని గెలిపించుకుదమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు జోరు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. 18 వార్డు సమస్యలు అడిగి సమస్యల్ని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే వెంకన్న కొండ రవి గౌడ్ సాకలి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో 15వ వార్డు అభ్యర్థి సులోచనమ్మ



అలంపూర్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి): ఐజ మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికలలో 15వ వార్డు అభివృద్ధి సులోచనమ్మ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. సులోచనమ్మ తరపున ప్రచారంలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప ,సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు, రాజీవ్, మాజీ కౌన్సిలర్ గిత్తల దేవరాజు, దేవేందర్, నరేంద్ర వర్మ, మైనర్ బాబు, సుబ్బన్న గారి సుబ్బన్న, ఏసేపు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. కాలేజీలో రెండు బ్లాకులలో నిర్మాణంలో ఉన్న స్టడీ హాల్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్‌కి అటు వైపు కొంత స్థలం చుట్టూ కూడా ప్రహరీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఐఎస్ డీసీ ఈ ఈ వేణు గోపాల్, చేనేత జౌళి శాఖ అధికారి సాయిబాబా, ఏ. ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.





## నర్వ మండల తహశీల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6(జనం సాక్షి): నారాయణపేట జిల్లా నర్వ మండల తహశీల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ కే.ప్రణయ్ కుమార్ ఈ నెల 6నుండి మార్చి 11 వరకు 5 వారాల కాలపరిమితికి గాను శుక్రవారం అధికారికంగా విధులు స్వీకరించారు. నర్వ మండల అభివృద్ధి కొరకై జిల్లా పరిపాలన సహాయ కలెక్టర్‌ను నర్వ మండలానికి తహశీల్దార్‌గా 5 వారాల కాలపరిమితికి గాను నియమించడం జరిగింది. అందుకు గాను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ, నర్వ మండలంలో, మౌలిక వస తుల పర్యవేక్షణ, ప్రజా సమ స్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అదేవిధంగా ప్రభుత్వం నిర్వ హిస్తున్నటువంటి భూముల సర్వే విషయమై శనివారం జంగం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామసభలో పాల్గొనడం జరు గుతుందని తెలిపారు. 5 వారాల వ్యవధిలో మండల పరిపాలనను సమర్థవం తంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నర్వ మండల అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తిసహకారం అందిస్తామని తెలిపారు.


## హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు. హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు

## కేసీఆర్ హయాంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి

### - మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 6 (జనంసాక్షి):
తెలంగాణలో మున్సిపాలిటీల ప్రగతి కేవలం మాజీ సీఎం కేసీఆర్ పాలనలోనే సాధ్యమైందని, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్‌లతో కలిసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని, రెండేళ్లు గడిచినా ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శి ంచారు. కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలు నిధులతో కళకళలాడాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం నిధులు ఆపేసి అభివృద్ధిని కుంటుపరిచిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాత పంటలే ఆరోగ్యానికి మేలు చేస్తాయి

**- పాత పంటలలోనే అధిక పోషకాలు - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

**- నాగ్వార్‌లో పాత పంటల జాతర ప్రారంభం - ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు**



రాయికోడు, ఫిబ్రవరి 6 (జనం సాక్షి)
పాత పంటలలోనే అధిక పోషకాలు ఉంటాయని పాత పంటలే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 26వ పాత పాటల జాతర మహోత్సవ కార్యక్రమాన్ని డిడిఎస్ డైరెక్టర్ తెలుగురి దివ్య, మార్కెటింగ్ మేనేజర్ మాణిక్యం,కెవికే శాస్త్రవేత్త డాక్టర్ శైలజ, స్థానిక సర్పంచ్ గురుదాస్ లతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. తదానంతరం పాత పంటల నిర్వహణపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ రసాయన ఎరువులతో పంటలను సాగు చేస్తున్న ఈ రోజుల్లో రోజురోజుకు భూసారం దెబ్బతింటుందని దీంతో ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రసాయన ఎరువులు వాడకం మానేసి సేంద్రియ ఎరువుల ద్వారా పాత పంటలు పండించి వాటిని భుజించి తమ తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని సూచించారు. పాత పంటల జాతరపై ప్రచారం నిర్వహిస్తున్న డెక్కన్ డెవలప్మెంట్ సంస్థ కృషి చాలా అభినందనీయమని పేర్కొన్నారు. డిడిఎస్ డైరెక్టర్ వెలుగూరి దివ్య మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న పాత పంటలను మళ్లీ పునరుద్ధరించాలనే సంకల్పంతో తమ సంస్థ



ఆధ్వర్యంలో 26 సంవత్సరాల నుండి పాత పంటల జాతరను కొనసాగిస్తున్నామన్నారు. వివిధ గ్రామాల రైతులు పాత పంటల అవగాహన పెంచుకొని వాటిని పండించాలని కోరారు పాత పంటల ధాన్యాలు తమ సంస్థ వద్ద అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న రైతులు డిడిఎస్ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. జయరాజ్ బృందం సభ్యులు బుర్రకథ ద్వారా పాత పంటలపై అవగాహన కల్పించారు. ముందుగా పాత పంటలు పండించిన మహిళ రైతుల అనుభవాలు సమావేశంలో వీడియో దృశ్య మాలిక ద్వారా చూపించారు. ఈ హైదరాబాదులోని సెయింట్ మేరీ డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పాత పంటల లో అధిక పోషకాలు,వాటి సాగుపై డిడిఎస్ అధికారులతో సంప్రదించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీ విట్టల్, నాయకులు జ్ఞానేశ్వర్, పాండు శ్రీనివాస్, ఆబెద్ అలీ, పలువురు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల రైతులు డిడిఎస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రగతి కోసం బిజెపికి పట్టం కట్టండి



**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**

నారాయణపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి) :
ప్రగతి కోసం నారాయణపేట మున్సిపాలిటీలో బీజేపీకి పట్టం కట్టాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం నారాయణపేట మున్సిపాలిటీలోని 8,9 వార్డులలో అభ్యర్థులు విజయలక్ష్మి, కృష్ణలను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు. కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని చేస్తే చూపించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణంలోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తర లించి వైద్యం దూరం చేయడ మేనని ధ్వజ మెత్తారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నారు. ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థులను ఆదరించాలని గెలిపించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల లెక్కింపు కేంద్రాల పరిశీలన

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సాధారణ పరిశీలకులు శ్రీమతి కాత్యాయని దేవి, ఐఏఎస్‌తో కలిసి పరిశీలించారు. పాలమూరు యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం లో మహబూబ్ నగర్ కార్పొరేషన్,దేవరకద్ర మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు, ఫార్మాస్యూటికల్ కళాశాల భవనం లో భూత్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు నిర్వహించను న్నారు. కౌంటింగ్ కేంద్రంలలో కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాధారణ పరిశీలకులు సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. లెక్కింపుకు సంబంధించిన అన్ని రకాల సామాగ్రిలను ముందుముందుగా సమకూర్చాలని లెక్కింపుకు వచ్చే ఉద్యోగులు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బారికేడింగ్,టేబుల్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ మురళీ మోహన్ రెడ్డి,అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డివి విధ్వంసాలు








**రేవంత్ ఒక్కసారి అవకాశం అన్నాడు..... వంచించాడు**

**మున్సిపల్ ఎన్నికల ప్రచారములో జోస్ పెంచిన నిరంజనుడు**

**ప్రజల బ్రహ్మారథం,అపూర్వ స్పందన**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 6 జనంసాక్షి నిర్మాణాలు కె.సి.ఆర్ వి,విధ్వంసాలు రేవంత్ రెడ్డివి అని మాజి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచార జోస్ పెంచి అభ్యర్థులలో ఉత్సాహం పెంచి ప్రజల ఆశీసులు పొందుతున్నారు. శు క్రవారం 1,2,13,14వార్డులో బి.ఆర్.ఎస్ అభ్యర్థులు కాగితాల శారద, ఉందేకోటి.శివ, పి.రాజు,పవిత్ర భాను లతరపున కమాన్ చౌరస్తాలో "కార్నర్ "మీటింగులో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అడిగి ప్రజలను వచ్చించారు అని తీవ్రంగా విమర్శించారు. 16ఏండ్ల క్రింద జిల్లా ఏర్పాటు చేసి పరిపాలన సౌలభ్యం కోసం 55రకాల కార్యాలయాలు ఏర్పాటు చేస్తే నిర్మాణాలు చేతకాని రేవంత్ రెడ్డి జిల్లాను,రద్దు చేస్తానంటున్నాడు జిల్లా రద్దు చేసే వాళ్లకు ఓట్లు వేయాలనా అని ప్రశ్నించారు.అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మహిళలకు 2500,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం,ఆసరా పింఛన్లు 4000,రైతు భరోసా 15000, కె.సి.ఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గట్టారని మున్సిపల్ ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు 42శాతం పెంచి వారి ప్రతిష్ట పెంచారని,1లక్ష 63వేల ఉద్యోగాలు ఇచ్చి యువతను ఆదుకున్నారని కె.సి.ఆర్ సంక్షేమ పాలన మళ్ళీ కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,వేణు గోపాల్,గులాం ఖాదర్ ఖాన్,నీలస్వామి, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, సయ్యద్.జమీల్, జోహెబ్ హుస్సేన్ చిట్యాల. రాము,నాగమ్మ,జ్యోతి పాల్గొన్నారు.

**ముస్లిం సోదరుల జీవితాల్లో వెలుగులు నింపింది కె.సి.ఆర్.**

పలు మజీదులలో ముస్లిం సోదరుల మద్దతు కోరిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్షా,ఈద్గా,మదీనా మజీదు లలో ముస్లిం సోదరులను కలుసుకొని మున్సిపల్ ఎన్నికలలో తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ హయాములో ముస్లిం సోదరుల సంక్షేమం పరుగులు పెట్టిందని షాది కానాలు, మైనారిటీ గురుకులాలు,విద్యార్థులకు విద్యా బరోసా,షాది ముబారక్, రంజాన్ తోఫా, బక్రీద్ ఇనామ్ వంటి విన్నూత్న పథకాలు అందించి నారని అదేవిధంగా మైనారిటీలకు ప్రత్యేక డబల్ బెడ్ రూమ్స్,రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నిరంజన్ రెడ్డి గారి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,వేణు గోపాల్,బొబ్బిలి. ప్రేమ్ కుమార్, అరీఫ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఆవుల. రమేష్,నాగన్న యాదవ్,మెకానిక్.శ్రీను, జహంగీర్,శ్రీకర్ గౌడ్, పోతులపల్లి. రాజు, జోహెబ్ హుస్సేన్,ఎరువ.అరుణ, రహీమ్,తదితరులు ఉన్నారు.

## శ్రీశైలంకు ఎద్దుల బండితో పాదయాత్ర బయలు దేరిన శివ స్వాములు

నారాయణపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి) : నారాయణపేట జిల్లా కేంద్రం నుండి శివమాల ధరించిన శివ స్వాములు భక్తి శ్రద్ధలతో నియమనిస్తలతో మాల ధారణ ధరించి ప్రతినిత్యం శివారాధన చేసి 30 ఒక్కరోజు అయిన తర్వాత శ్రీశైలం పాదయాత్ర ఇరుముడితో బయలు దేరారు. శంభో శంకర హర హర మహాదేవ అని శివనామ స్మరణతో తాడెద్దు లతో శివపార్వతుల ప్రతిమను ఎద్దుల బండిపై ఏర్పాటు చేసుకొని శ్రీశైలం శివయాత్రకు శివ స్వాములు ప్రయాణమయ్యారు. ఈ పాదయాత్రలో నారాయణపేట పట్టణం పళ్ళ వీధి చెందిన శివ స్వాములతో పాటు నారా యణపేట మండలం సింగారం శివాలయం నుండి నక్క వెంకటప్ప, లింగప్ప స్వాములు, ఇంకొంతమంది శివ స్వాములు ఎక్కడ ఇరుముడిని ధరించి కాడెద్దులతో పాదయాత్రకు శుక్రవారం



సాయంత్రం బయలుదేరారు. ఈ సందర్భంగా డప్పులు వాయిస్తూ పాదయాత్రకు స్వాములు పయనమయ్యారు ఈ కార్యక్రమంలో స్థానిక పళ్ళ వీధికి చెందిన శివ స్వాముల కుటుంబ సభ్యులు తరలి వచ్చారు.



## కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లప్పుడే ప్రజలు గుర్తొస్తరు

**9వ వార్డులో ప్రచారం నిర్వహించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్**

మక్తల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
బీజేపీ పాలనలో మక్తల్ పట్టణం అత్యంత దుర్భరంగా మారిందని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీనందిని తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మక్తల్ పట్టణాన్ని అయిదు సంవత్సరాలు పాలించిన బీజేపీ పాలనలో కనీసం పట్టణంలో మురికివాడలను కూడా శుభ్రం చేయలేని బీజేపీ పార్టీ నేడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగు తుందని ప్రశ్నించారు.మక్తల్ పట్టణంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత, మురికివాడలు, డ్రైనేజీలు పూర్తిగా అస్తవ్యస్థంగా తయారైందని ఆరోపించారు. ప్రజలు నివసించే గృహాల చుట్టూ దుర్భరమై పరిస్థితులు రావడం దారుణమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లప్పుడే ప్రజలు గుర్తొస్తారని విమర్శించారు. బీఎస్పీ అభ్యర్థుల ను గెలిపిస్తే మక్తల్ పట్టణాన్ని అత్యంత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్, మాజీ జిల్లా అధ్యక్షులు కోరి మారెప్ప, జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, జిల్లా ఇంచార్జ్ గువ్వల తిరుపతి, అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, ఉపాధ్యక్షులు పరశురామ్, బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటుపై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్రతో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బ ందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశు ధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- 7వ వార్డు అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ని గెలిపించండి**


**- బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సి జుబేర్ పాషా**

మక్తల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థి సి నవీద్ పాషాను అండగా నిలిచి ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తామని బిఆర్ఎస్ నాయకులు సి జుబేర్ పాష విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి 7వ వార్డు పరిధిలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోని 7వ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. అయ్యప్ప కాలనీలో రోడ్లు డ్రైనేజీ లేక అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆవీధి ప్రజల కష్టాలు తొలగించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రోడ్లు డ్రైనేజీ ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యమిచ్చి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 7వ వార్డు అభివృద్ధికి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని బిఆర్ఎస్ నాయకులు జుబేర్ పాష అన్నారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నవీద్ పాషాను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా సి జుబేర్ పాషా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి మద్దతుదారులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వాదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

**– 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి మానస**

మక్తల్, ఫిబ్రవరి 06 (జనంసాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలబడి, 14వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చేతి గుర్తు అభ్యర్థి వాకిటి మానస తెలిపారు. డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ 14 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి మానస హన్మంతు కి మద్దతుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మీకాంత్ రెడ్డి, అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో 14వ వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఈ వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అన్నారు. ఇప్పటికే సిసి రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అనేక ప్రాంతాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కొనసాగుతుందన్నారు. అధికార పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించవలసిందిగా వాకిటి మానస విజ్ఞప్తి చేశారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, వార్డు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

**మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**

నారాయణపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి): బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించండి పేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. నారాయణపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ తరఫున పలు వార్డులలో తిరుగుతూ 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి అమ్మపల్లి శిరీష చెన్న రెడ్డి లకు మద్దతుగా నారాయణపేట మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు

కార్యక్రమంలో నారాయణపేట మున్సిపాలిటీ ఇంచార్జిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, వార్డు అధ్యక్షుడు నాగరాజ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**పిఓ, ఎపిఓలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (జనం సాక్షి): మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఎస్‌విఎస్ ఆడిటోరియంలో నిర్వహించిన పిఓలు, ఎపిఓల రెండో విడత శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఓలు, ఎపిఓలు ఇప్పటికే పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని, వారికి ఎన్నికల నిర్వహణపై మంచి అనుభవం ఉన్నదని, అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పిఓలకు ఇచ్చిన ఎన్నికల నియమావళి హ్యాండ్‌బుక్‌ను భగవద్గీతలా భావించి ప్రతి అంశాన్ని శ్రద్ధగా చదివి ఎన్నికల నిర్వహణ పై మరింత అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు పిఓలు, ఎపిఓలు, ఓపిఓలను నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ పార్టీ బృందంలో ఒకరు లేదా ఇద్దరు మహిళా సిబ్బంది ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందురోజు పిఓలు, ఎపిఓలు, పోలింగ్ సిబ్బంది తమ తమ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఉదయం 9 గంటలకే చేరుకోవాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో, భూత్పూర్ మున్సిపాలిటీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని దేవరకద్ర మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సమయానికి చేరుకుని స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ పోలింగ్ సామగ్రిని స్వీకరించాలని సూచించారు. సామగ్రి స్వీకరణ సమయంలో చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని వస్తువులు ఉన్నాయా లేదా సరి చూసుకోవాలని, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ సరిగా ఉందా, సీరియల్ నెంబర్లు ఓటర్ లిస్ట్ మార్క్డ్ కాపీతో సరిపోతున్నాయా, ఫారం-7 ప్రకారం పోటీ అభ్యర్థుల పేర్లు, బ్యాలెట్




పేపరుతో పోల్చి సరిగా ఉన్నాయా పరిశీలించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ సరిగా పని చేస్తుందా లేదా నిర్ధారించుకోవాలని అన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరించిన అనంతరం భోజనాలు చేసి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్కార్ట్ వాహనాల్లోనే సాయంత్రంలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు తనకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్‌ను తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్‌లోనే వేస్తున్నారా లేదా పర్యవేక్షించాలని, అందుకు బ్యాలెట్ బాక్స్‌ను పిఓకు సమీపంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులను సంప్రదించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐఏఎస్ మాట్లాడుతూ పి ఓలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించి, రూల్ పొజిషన్‌కు అనుగుణంగా ఎన్నికల సమయంలో తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అందులో అన్ని విషయాలు స్పష్టంగా పొందుపరిచినట్లు తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ అత్యంత కీలకమైనవని, వాటిని ఎలాంటి తప్పులకు తావులేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఈ. నవీన్, డిఇఓ ప్రవీణ్ కుమార్, సి ఎం ఓ సుధాకర్, ఎ యం ఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్ బైకాని, శ్రీకాంత్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ కలెక్టర్ పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6 (జనం సాక్షి): ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు అందరు పి ఓలు, ఓ పి ఓలు, జోనల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ, రూట్ ఆఫీసర్లు మొదలైనవారు తమ ఓటును వినియోగించు కోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఉపయోగించవచ్చునని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో డ్యూటీ చేసే ఉద్యోగులు జిల్లాలోని నారాయణపేట,మక్తల్,మద్దూరు, కోస్గి మున్సిపాలిటీల్లో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులకు మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు.ఆయా మున్సిపాలిటీల్లో ఈ నెల 7,8తేదీల్లో సంబంధిత మున్సిపా లిటీ కార్యాలయాలలో నింప బడిన ఫారం12 ,ఎన్నికల విధి నియామక లేఖ ఈ పి ఐ సి కార్డ్ ,ఓటరు కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డుతో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలని తెలిపారు. తర్వాతసాధారణ పోల్ రోజున 11న ఓటరు ఓటు వేయడానికి అనుమతించబాధని తెలిపారు.పూర్తి వివరాల కోసం ఆయా మున్సిపాలిటీ కమిషనర్ పోస్టల్ బ్యాలెట్ల కోసం నోడల్ అధికారిని సంప్రదించాలని సూచించారు. నోడల్ అధికారిజాన్ సుధాకర్ ఫోన్ 6303617267కు సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా బగలాముఖి శక్తిపీఠం వార్షికోత్సవాలు

**హాజరైన పుష్పగిరి పీఠాధిపతి**

**సుహాసినిలచే అమ్మవారికి అరిద్రార్చన**

**అన్నదానం చేసిన పబ్బ వంశం**





శివ్వంపేట ఫిబ్రవరి 6 జనంసాక్షి: ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ భగలాముఖి శక్తిపీఠం యొక్క తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా బగలాముఖి శక్తి పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనమైన ఏర్పాట్లు చేసీ అన్ని సౌకర్యాలు కల్పించారు. ఉదయం 8 గంటల నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రధాన దేవత మండప స్థాపన పూర్వక పూజ, అగ్ని ప్రతిష్ట భగలాముఖి మహా మంత్ర వాహనం గంగా గోదావరి పుణ్యతీర్థములతో అమ్మవారికి మహాభిషేకం కృతయుగంలో పసుపు నీటి కందకంలో అమ్మ అవతరించినందున అమ్మవారికి వెయ్యి మంది సువాసనలచే మహా హరిద్రార్చన పసుపుతో అర్చన చేశారు. అనంతరం బగలాముఖి అమ్మవారికి పల్లకి సేవ, మహా మంగళ నీరాజనం చేశారు. అనంతరం భక్తులకు, బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ స్వరూప రమేష్ గుప్తా తో పాటు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలకు పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీ స్వామి వారు విచ్చేయగా ఆయనకు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఇతర అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ధ్యాన మందిరంలోని ప్రధాన దేవత విగ్రహాలను, యజ్ఞ కూడలి ఎదుట శారదాంబను, అక్కడి నుంచి బగల ఆలయంలో అమ్మవారిని పీఠాధిపతి స్పర్శించి, ప్రత్యేక అభిషేకం, విశేష పూజలు అమ్మవారికి చేపట్టారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి సైతం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వేద పండితులు నరసింహమూర్తి, పురుషోత్తమ శర్మ, గంగవరం రామశర్మ, చంద్రశేఖర శర్మ, సాయి కిరణ్ శర్మ, గంగవరం ఆంజనేయ శర్మ, సతీష్ పాండే, సంపత్ శర్మ, గోవింద శర్మ, శాస్త్రుల దేవదత్తు శర్మ, శాస్త్రుల వామన శర్మ, వికాస్ శర్మ, చరణ్ శర్మ, శ్రీహర్ష శర్మ లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**




మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (జనం సాక్షి): హత్య కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. గడిపేద్దపూర్ గ్రామానికి చెందిన గౌరీగళ్ల యాదయ్య మద్యానికి బానిసై, ఎలాంటి ఉపాధి లేకుండా ఇంట్లోనే ఉండేవాడని, ఈ కారణంగా అతని భార్య తన ఏడు సంవత్సరాల కుమారుడిని తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. ఇదిలా ఉండగా యాదయ్య పెద్ద అన్న మొగలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, అతని కుమారుడు మహేష్ యాదయ్యతో కలిసి ఒకే ఇంట్లో నివసిస్తూ ఉండేవాడని పేర్కొన్నారు. యాదయ్య మరియు మహేష్ ఇద్దరూ తరచూ మద్యం సేవిస్తూ చిన్నచిన్న విషయాలకే గొడవపడుతూ ఉండేవారని తెలిపారు. 2023 సంవత్సరం ఆగస్టు పదవ తేదీన ఇద్దరూ కలిసి మద్యం సేవించి నిద్రపోయారని, అర్ధరాత్రి సమయంలో ఫోన్ విషయమై యాదయ్య, మహేష్ నిద్రకు భంగం కలిగించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని, ఈ క్రమంలో మహేష్ యాదయ్య యొక్క చేతులు, కళ్లను కట్టేసి కర్రతో దాడి చేయడంతో యాదయ్యకు తీవ్ర గాయాలు అయ్యి మృతి చెందినట్లు వివరించారు. ఈ ఘటనపై అలాదుర్గ్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఏఎస్ఐ దేవదాస్ కేసు నమోదు చేశారని తెలిపారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి జార్జ్ సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలను సేకరించగా, ప్రస్తుత ఐఓ శంకర్ కోర్టులో సాక్షులను సమర్థవంతంగా ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పూర్తి సాక్ష్యాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ గారు సమర్థవంతమైన వాదనలు వినిపించగా, లైసనింగ్ ఆఫీసర్ ఎఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అర్షద్ సహకరించారని తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అధికారుల కోసం పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):

ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ సెంటర్ ను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత సిబ్బందితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్, నర్సాపూర్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లుగా ఉన్న ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల సిబ్బంది/ జోనల్ అధికారులు తదితరులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్య (ఫెసిలిటేషన్) కేంద్రాలకు హాజరై తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు.

పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాల వివరాలు:
2026 తేదీ:07, 08, రెండు రోజులు–
సమయం: ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు

మెదక్ మున్సిపాలిటీ ఓటర్లు:
మున్సిపల్ కార్యాలయం, మెదక్

తూప్రాన్ మున్సిపాలిటీ ఓటర్లు:
మున్సిపల్ కార్యాలయం తూప్రాన్

నర్సాపూర్ మున్సిపాలిటీ ఓటర్లు:
ఎంపీడీవో కార్యాలయం నర్సాపూర్

రామాయంపేట మున్సిపాలిటీ ఓటర్లు:
ఎంపీడీవో కార్యాలయం రామాయంపేట

ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎన్నికల విధి ఆర్డర్, ఓటర్ ఐడి కార్డు మరియు ఫారం–12 (పోస్టల్ బ్యాలెట్ కోసం రిక్విజిషన్)తో సంబంధిత సౌకర్య కేంద్రానికి హాజరుకావాలి. అక్కడే పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తారు అని వివరించారు.

అధికారులు సౌకర్య కేంద్రంలోనే వెంటనే ఓటు వేసి, సంతకం చేసిన ప్రకటనతో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అదే రోజు అదే కేంద్రంలో సమర్పించవలసిందిగా ఆయన సూచించారు.



# ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న

వెల్దుర్తి ఫిబ్రవరి 6 జనం సాక్షి : వెల్దుర్తి కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగిన ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండెమ్మ ఆదర్శ్ హాజరై పిల్లలకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు ఎక్కువ శాతం ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తున్నారని ఆయన తెలిపారు విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకునేలా చేయడం జరిగింది ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరును తేవాలని ఆయన విద్యార్థులకు తెలియడం జరిగింది

# మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గ్రామాభివృద్ధి

**రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణం**

**చిన్న చెల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ**



మునిపల్లి, ఫిబ్రవరి 6( జనం సాక్షి) : రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచి రుద్ర గాయత్రి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం చిన్న చల్మెడ గ్రామంలో రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణం, రూ. 50 వేల తో కల్వర్టు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డి, గోపులారం గొర్రె గట్టు మాజీ ఎంపీటీసీ బి. పాండు తో కలిసి భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ మాట్లాడుతూ... రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో మహిళా సంఘాలకు భవన నిర్మాణం కోసం మంత్రి నిధులు కేటాయించడంతో భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. నాయకులు గుడ్డు పటేల్ , సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు అఖిల్, మైనార్టీ అధ్యక్షులు జావిద్, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, ఏ ఈ మౌనేష్ , మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య, చిప్ప అన్జప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక శ్రీమంతం

వెల్దుర్తి ఫిబ్రవరి 6 జనం సాక్షి : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలంలోని మానేపల్లి గ్రామంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సోమప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు బాలింతలు తీసుకొని నవ సమాజానికి పునాదులు వేయలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వరలక్ష్మీ మాధవి తో పాటు అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్‌లో చేరిన నరసింహా గౌడ్

అమీన్పూర్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి)
అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన అనుచరులతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



## రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**- చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ**




మునిపల్లి, జనవరి 06( జనం సాక్షి)
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చేల్మెడ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు తాటిపల్లి రామ్ రెడ్డి, పెద్ద గోపులారం, గొర్రె గట్టు మాజీ ఎంపీటీసీ పాండు ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారంతో గ్రామంలో మహిళా సంగం భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అలాగే రూ.5 లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. చిన్న చల్మెడ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ రాములు, నాయకులు గుడ్డు పటేల్ , సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు అఖిల్, మైనార్టీ అధ్యక్షులు జావిద్, గ్రామ పెద్దలు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఏ ఈ మౌనేష్ , మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య, చిప్ప అన్జప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హనుమంతపూర్‌ను అభివృద్ధి చేస్తా

**– నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

జనం సాక్షి ఫిబ్రవరి 6 నర్సాపూర్ : హనుమంతపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు హనుమంతపూర్ గ్రామంలో శుక్రవారం 1వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నరసమ్మ కు మద్దతుగా హనుమంతపూర్ గ్రామంలో ఆవుల రాజిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి నరసమ్మ కేటాయించిన చేతి గుర్తుపై ఓటు వేసి ఒకటవ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి నుంచి హనుమంతపూర్ వరకు బీటీ రోడ్డు వేయిస్తానని గ్రామంలో ప్రతి వాడలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించే విధంగా కృషి చేస్తానన్నారు ముఖ్యంగా హనుమంతపూర్ గ్రామంలో హనుమాన్ మందిరం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొంగరి రమేష్ నర్సింలు బాలకృష్ణ మాణిక్య రెడ్డి వినోద్ తదితరులు ఉన్నారు



# సదాశివపేటలో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**- ఎంపీ రఘునందన్‌రావు**



సదాశివపేట ఫిబ్రవరి 6 (జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రోజు రోజుకు రాజకీయం వేడెక్కుతోంది. ఈ క్రమంలో మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు శుక్రవారం సదాశివపేట పట్టణంలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా రాజకీయాలు సాగుతున్నాయని ఆరోపించారు. రెండు పార్టీలూ పరస్పరం విమర్శలు చేసుకోవడానికే పరిమితమై తప్ప, ప్రజల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఆలోచించడం లేదన్నారు. సదాశివపేట లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ జయ శ్రీ,బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, కోవూరు సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్, ఓదెల మాణిక్ రావు,బీజేపీ పట్టణ అధ్యక్షురాలు ఓదెల రాజేశ్వరి,నాయకులు శ్రీనివాస్,శివలింగం,శ్రీశైలం,బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సేవ చేసే వారినే గెలిపించండి

**- టిజిఐఐసి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



సదాశివాపేట, ఫిబ్రవరి 6 (జనం సాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల్లో ప్రజలకు సేవ చేసే వారిని గెలిపించాలని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కోరారు. శుక్రవారం సదాశివపేట మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 12వ వార్డుకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమతా రాజు తరపున ప్రచారం చేస్తూ పులిమామిడి రాజు గతంలో 12వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సొంత నిధులు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు వార్డు ప్రజలకు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. 12 వార్డు ప్రజలు పులిమామిడి మమత రాజును భారీ మెజార్టీతో గెలిపించి వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా వాడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 12 వ వార్డులో ఇంతవరకే కారును ప్రజలందరూ కలిసి ఫంచర్ చేశారని, ఈ ఎన్నికల తరువాత పూర్తిగా గ్యారేజికి పర్మనెంట్ గా పంపించగలరని 12 వ వార్డు ప్రజలకు కోరారు. కార్యక్రమంలో సీడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, చెర్యాల అంజన్న,పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, 12 వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారి, కంది కృష్ణ, వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక

## పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 06 ( జనం సాక్షి)
సంగారెడ్డి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ , యూత్ కాంగ్రెస్ రాజేష్ , సంగమేశ్వర్ తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి సమక్షంలో శు క్రవారం వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని, అంతర్గతంగా స్వార్థ రాజకీయాలు పెరిగిపోయాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధిని పట్టించుకోని పార్టీలో కొనసాగడం వృథా అని భావించి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.
ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చే పార్టీ ఇదేనని అన్నారు. సునీల్ లాంటి అనుభవజ్ఞుల చేరికతో సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యకర్తల పట్ల అహంకారంతో, హేళనగా మాట్లాడం వారి విజ్ఞతకే వదిలేస్తున్న. రానున్నది మన బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మామిళ్ళ రాజేందర్, ఇంచార్జి రాజనర్సు, డా.శ్రీహరి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాచీన నాగరికతకు నెలవు కొల్చారం

## రాటన స్తంభాన్ని గుర్తించిన తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు ప్రణయ్

మెదక్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారానికి ప్రాచీన చారిత్రక నగరంగా పేరుంది. కొల్చారం బయట చెరువు అంచున నీరు తోడే యంత్రస్తంభం 'రాటన స్తంభా'న్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు మచ్చ ప్రణయ్ కుమార్ శు క్రవారం గుర్తించాడు. గాథాసప్త శతిలో సాతవాహనుల కాలంలో జలయంత్రాలుగా రాటనాలున్నట్లు పేర్కొనబడ్డాయి. తెలంగాణాలో రాష్ట్రకూటుల కాలంలో రాటనాలు ఎక్కువగా వాడిబడినట్లు తెలుస్తున్నది. రాటనాలు శాసనాలలో ఎన్నో సార్లు ప్రస్తావించబడ్డాయి. రాటనస్తంభాన్ని నిలిపి, దాని మీద ఒక గడను పెట్టి, దానికి ఒక కొస తోలుతిత్తి, మరోవైపు మనుషులు కిందికి, పైకి తొక్కుతూ నీళ్ళను తోడేవారట. యాతాం వంటిది ఈ రాటనయంత్రం.



# ఉపాధి హామీ రక్షణకై ఫిబ్రవరి 12 సమ్మె

**– వ్యవసాయ కార్మిక సంఘం**

సంగారెడ్డి, పిబ్రవరి 06( జనం సాక్షి)
ఉపాధి హామీ రక్షణకై ఈనెల 12న సమ్మె నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం మునిపల్లి మండలం గోప్లారం, గౌర్రె గట్టు గ్రామాలలో ఉపాధి హామి కూలీలను ఉద్దేశించి ఎం. నర్సిములు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014 సంవత్సరం నుండి దేశ ప్రజలపై,కార్మిక, రైతు కూలీలపై ఆర్థిక భారాన్ని మోపుతూ అంబానీ,ఆదానీలకు ఊ డిగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు రూ. 16 లక్షల కోట్లు మాఫీ చేసిన ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు రూ. 3 లక్షల కోట్లు బడ్జెట్ పెట్టడానికి ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు.దేశ ప్రజానీకంపై ధరలు పెంచుతూ, పన్నులను వసూలు చేస్తూ ఆర్థిక భారాన్ని మోపుతుందని అన్నారు.కార్మికులకు హక్కుగా ఉన్నటువంటి 29 కార్మిక చట్టాలను మారుస్తూ యాజమాన్యాలకు వత్తాసు పలికిందని, ఉపాధి హామీ కార్మికులకు 125 రోజులు పని దినాలు



కల్పిస్తామని 3 లక్షల కోట్లు బడ్జెట్ పెట్టాల్సింది పోయి 95 వేల కోట్లు మాత్రమే కేటాయించారని బడ్జెట్ ను సవరించి 3 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధరలను పెంచుతూ ప్రజలందరి పై బారాలు మోపుతున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని సమస్త ప్రజానీకం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి డి.కుమార్,మొగులయ్య,శ్రీశైలం, కుర్చీద్,చంద్రయ్య,రాచన్న,అశోక్,కృష్ణ,శరణప్ప, అంజన్న,నాగిశెట్టి,బసవరాజు, సంగమేశ్వర్,రాములు,రాజేశ్వరి,రేణుక,లక్ష్మి పాల్గొన్నారు.

# రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ


**చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ**

మునిపల్లి, జనవరి 06 (జనం సాక్షి)
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని
చిన్న చేల్మెడ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు తాటిపల్లి రామ్ రెడ్డి, పెద్ద గోపులారం, గౌర్రె గట్టు మాజీ ఎంపీటీసీ పాండు ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారంతో గ్రామంలో మహిళా సంగం భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అలాగే రూ.5 లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. చిన్న చల్మెడ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో



గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, నాయకులు గుడ్డు పటేల్ , సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు అఖిల్, మైనార్టీ అధ్యక్షులు జావిద్, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఏ ఈ మౌనేష్ , మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య, చిప్ప అన్జప్ప పాల్గొన్నారు.

# 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించండి





– గజ్వేల్ సేవాదళ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి

తూప్రాన్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి):
తూప్రాన్ మున్సిపల్ రెండో వార్డు అభ్యర్థి కొక్కొండ దీపక్ రెడ్డిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని గజ్వేల్ నియోజకవర్గం సేవా దల్ అధ్యక్షులు తాడూరు కృష్ణారెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపా లిటీలోని 2వ వార్డు ఇంచార్జ్ గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాడూరి కిష్టారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దీపక్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి వార్డు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ హయాంలో తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఇటీవలే నిధులు విడుదల అయ్యాయని తెలిపారు.జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటర్లకు వివరించారు.వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు, దోమలపల్లి కృష్ణ, మామిడి వెంకటేష్, రాజు, లచ్చిరెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటేష్, సర్గం శ్రీకాంత్, శివ, శ్రీనివాస్, అబోత్ కొమురయ్య, బొడ్డు ప్రసాద్, మరియు నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేత

పాపన్నపేట, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : సీఎం కప్ నియోజకవర్గ పోటీలు శుక్రవారం మెదక్ ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో జరిగాయి. పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ విభాగంలో,కుర్తివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి విజయం సాధించినట్లు పీడీ లు రమేష్,ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులకు జిల్లా విద్యాధికారి విజయ లక్ష్మీ బహుమతులు అందజేశారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఝరాసంగం, ఫిబ్రవరి 6(జనం సాక్షి):
కేతకీ ఆలయ చైర్మెన్, వీరశైవ లింగాయిత్ సమాజ్ నాయకునిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై వెంటానే ఆలయ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఝరాసంగం



మండల లింగాయిత్ సమాజ్ అధ్యక్షులు రవిపటేల్, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగం లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తుల వద్ద రశీదు టిక్కెట్ లేకుండా పూజలు చేయించడమే కాకుండా ఇష్టారీతిగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు. వీరశైవ లింగయత్ల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు.ఆలయంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారులు వెంటానే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్త మల్లికార్జున్,నాయకులు రాజు,సంతోష్ పటేల్,బస్వరాజ్,రుద్రప్ప,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం కోసమే కొత్త విధానం

**బాధితుని నివాసంలోనే ఫిర్యాదు స్వీకరిస్తున్న పోలీస్ అధికారులు**

మెదక్/ రేగోడ్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):
రేగోడ్ మండలంలో జరిగిన ఒక హత్య కేసులో బాధితుని నివాసంలోనే అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, రేగోడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ పోచయ్య బాధితుని ఇంటికి వెళ్లి ఫిర్యాదును నమోదు చేశారు. ఈ కొత్త విధానం ద్వారా బాధితులకు న్యాయం త్వరగా అందించడంతో పాటు, ప్రజలకు మరింత సాను భూతి, బాధ్యతతో కూడిన పోలీసింగ్ సేవలు అందించబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సీఐడీ శాఖ ప్రజల కోసం మరింత సులభతరం, బాధితులకు అనుకూలమైన పోలీసింగ్ సేవలను అందించేందుకు కొత్త



సిటిజన్ సెంట్రిక్ సిస్టమ్‌ను జనవరి 27 నుండి ప్రారంభించారు. ఈ విధానం ద్వారా ముఖ్యంగా పోక్సో కేసులు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు వంటి సున్నితమైన కేసుల్లో, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా తమ నివాసం లేదా తమకు అనుకూలమైన ప్రదేశంలోనే ఫిర్యాదు నమోదు చేసుకునే సౌకర్యం కలుగుతుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బాధితులపై ఉన్న మానసిక ఒత్తిడిని తగ్గించడం, పోలీస్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమని పోలీసు అధికారులు తెలిపారు.

## గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు

మల్దకల్ ఫిబ్రవరి 6(జనంసాక్షి) మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రణాళిక ప్రకారం వైద్యాధికారిణి స్వరూప రాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ప్రణాళిక ప్రకారం ఒక్కొక్క ఉప కేంద్రంలోని గర్భిణీలను 102 వాహనం ద్వారా తెప్పించుకొని ఆరోగ్య పరీక్షలు నెల నెల నిర్వహించడం జరుగుతుంది. అవసరమైన వారికి రక్త పరీక్షల కొరకు తెలంగాణ టి డిహబ్ కు పంపించడం జరుగును. పోషకాహారము వ్యక్తిగత శుభ్రత వ్యాక్సినేషన్ కుటుంబ నియంత్రణ పిల్లల మధ్య ఎడం గురించి గర్భిణీలకు సంబంధించిన



ఎక్సర్ సైజ్ లు మామూలు కాన్పులు కొరకు చేయించడం అంగన్వాడి సెంటర్ లో మధ్యాహ్న భోజనం తీసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షక సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువులకు గర్భకోస పరీక్షలు చేయించాలి

### - జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి,జ్ఞానశేఖర్



ఉప్పునుంతల జనంసాక్షి : రైతులందరూ తమ పశువులకు గర్భకోస పరీక్షలు చేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి,జ్ఞానశేఖర్ అన్నారు. మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో జిల్లా పసు సంవర్ధకశాఖ పశుగాన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పసు గర్భకోస కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జ్ఞానశేఖర్ మాట్లాడుతూ పశువులకు రోగాలు రాకుండా ముందుగా టీకాలు వేయించాలని ,పాల ఉత్పత్తి పెంచడానికి నూతన పశుగ్రాసాలని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తు భూపాల్ రావు,ఉపసర్పంచ్ మద్దెలబండ కొండల్ నాయకులు గోవర్ధన్ రావు, నరసింహారావు దామోదర్ రావు మండల పశువైద్యాధికారి డా.జి ప్రవీణ్ కుమార్ డా.వి,బుచ్చమ్మ ,డా,అనిల్ పశువైద్య సిబ్బంది శ్రీను,హబీబ్ మిరాజ్ గోపాలమిత్రులు అంజయ్య శ్రీను తిరుపతయ్య, సూపర్వైజర్ గట్టు మురళీధర్ రెడ్డి పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

## మురుగు నీటి కోసం తాగు నీరు బంద్

రాజాపూర్, ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : ముదిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నందిగామ గ్రామంలో 9వ వార్డు, 10 వార్డుల ఇండ్ల మధ్యలో మురుగునీరు నిలవడంతో గ్రామ పంచాయతీ నుండి వచ్చే మిషన్ భగీరథ నీటిని ఆపినట్లు సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారు. మురుగునీరు కోసం తాగునీటిని ఆపినట్లు,ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన ప్రజా ప్రతినిధులే సమస్యలు సృష్టిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నందిగామ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## పాఠశాలలో చోరీకి యత్నం...సిసి కెమరాలో దుండగుడి ఫోటో

రాజాపూర్ ఫిబ్రవరి 6 (జనంసాక్షి) : రాజపూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రాత్రి గుర్తుతెలియాని దుండగుడు చోరీకి యత్నం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ ఇబ్రహీం శుక్రవారం తెలిపారు. గుర్తు తెలియని ఆగంతకుడు చోరీకి యత్నించి విఫలం కావడంతో పాఠశాలలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఎల్ఈడి బల్బులు తీసికెళ్ళినట్లు తెలిపారు. దుండగుడు పాఠశాలలో చోరీకి యత్నించిన విజువల్స్ సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు తెలిపారు. పాఠశాలలో గతంలో కూడా చోరీయత్నాలు జరిగినట్లు తెలిపారు. పాఠశాలలో ఇటువంటి ఘటనల పునరావృత్తం కావద్దని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం తెలిపారు.



## ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలపై డీఎంహెచ్ఓ సీరియస్

జడ్చర్ల, ఫిబ్రవరి 6 (జనంసాక్షి): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య తగ్గి, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ప్రసవాలు గణనీయంగా పెరగడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గంగాపురం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జడ్చర్ల అర్బన్ హెల్త్ సెంటర్, మిడ్జిల్, గంగాపురం పీ.హెచ్.సిల పనితీరుపై ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. జడ్చర్ల అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో రికార్డు స్థాయిలో 100కు పైగా ప్రసవాలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరగడంపై డా. కృష్ణ సిబ్బందిని నిలదీశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుతున్నా, గర్భిణీలను ప్రైవేట్ బాట పట్టించడం వెనుక నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. గంగాపురం, మిడ్జిల్ కేంద్రాల్లో అసలు ప్రసవాలే జరగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పనితీరు ఆశాజనకంగా లేని జడ్చర్ల అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 4 సబ్ సెంటర్లలో అదనంగా ఉన్న సిబ్బందిని వెంటనే మహబూబ్ నగర్ ఎంసీహెచ్ కు బదిలీ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పలు ఆరోగ్య కేంద్రాల్లో అబార్షన్ల సంఖ్య ఎక్కువగా నమోదు కావడంపై డా. కృష్ణ ఆందోళన వ్యక్తం చేస్తూ, దీనికి గల కారణాలను వివరిస్తూ పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై విశ్వాసం కలిగించాలని, క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. శివకాంత్, వైద్య అధికారులు డా. మనుప్రియ, డా. ప్రతాప్ చౌహన్, సిబ్బంది పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

### - రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి - తగుళ్ల కొండల్ యాదవ్

వెల్దండ ఫిబ్రవరి 06 ( జనంసాక్షి ) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర బాలయ్య ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై వెల్దండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి , పోతేపల్లి సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ శుక్రవారం చికిత్స పొందుతున్న బాలయ్యను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, సైదయ్య, ఉడుత శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు తల్లి, పిల్లల సంరక్షణలో కీలక పాత్ర

### గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి

ఉప్పునుంతల జనం సాక్షి : అంగన్వాడి కేంద్రాలు తల్లి పిల్లల సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లేల జగత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో ఎన్‌హెచ్‌డి వన్ కార్యక్రమం అంగన్వాడీ కేంద్రం టీచర్ బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ×జణా సూపర్ వైసర్ బైపాషా గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతాలు అదేవిధంగా శిశు సంరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రంగా సేవలు అందరిస్తున్నారు వారి సేవలను ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలి అని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నిక అయిన గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి మరియు వార్డ్



మెంబర్స్ కి సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ ఏఎంఎం అధికారులు పార్వతి అంగన్వాడీ టీచర్ దున్న బాలమణి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్, బాలు, సైదులు ,సైదు బాబు, బంగారి బాబు, అంగన్వాడీ ఆయా బాలమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడికి ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్

వెల్దండ ఫిబ్రవరి 06 (జనంసాక్షి) : రాబోయే వేసవి దృష్ట్యా వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా ఆ గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్ శుక్రవారం ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నూతనంగా జెట్ మోటార్ ను ఏర్పాటు చేయించి, పైపులైన్లను పరిశీలించి మరమ్మతులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మార్కండేయుడు, వావిళ్ళ కొండల్ యాదవ్, ఎగిరి శెట్టి శివ, ఉడుత శివా యాదవ్, అశోక్ కుమార్, సైదయ్య ఉడుత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో మల్దకల్ సీడ్ ఆర్గనైజర్లు

మల్దకల్ ఫిబ్రవరి 6(జనంసాక్షి) గద్వాల పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో సీడ్ ఆర్గనైజర్లు ప్రచారంలో మునిగి తేలుతున్నారు.గద్వాల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల సీడ్ ఆర్గనైజర్లు కొన్ని వార్డులకు బాధ్యతలను అప్పగించి అభ్యర్థులను గెలిపించుకోవాలని తాపత్రయం పడుతున్నారు. గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే తమ పార్టీకి సంబంధించిన సీడ్ ఆర్గనైజర్లను ఒక్కొక్క వార్డుకు ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రచారం చేస్తూ ఉదయం, సాయంత్రం వార్డులో ప్రచారం చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈసారి కొత్తగా మండలాల నేతలను రప్పించి వార్డులో ప్రచారం చేస్తున్నారు.కొద్ది గొప్పగా వార్డులు అభ్యర్థులకు ఖర్చులు కూడా పెట్టాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ స్థానం కైవాసం



చేసుకోవాలని పట్టుబట్టినట్లు ఎమ్మెల్యే తన అనుచరులను దింపి ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు.మల్దకల్ మండలం నుండి సీడ్ అసోసియేషన్ అధ్యక్షుడి కొనసాగుతున్నఆదేశాల మేరకుతోపాటు తమ ఆర్గనైజర్లు కూడా వెంటనే చేసుకొని వార్డులలో ప్రచారం చేస్తున్నారు.మల్దకల్ మండలం నుండి ఎక్కువ మంది ఆర్గనైజర్లు ఉండడంతో వార్డులో తిరుగుతున్నారు. ఎప్పుడు కూడా గ్రామస్థాయిలో ఉన్న నేతలు వచ్చి ప్రచారం చేసిన దాఖలాలు కనిపించలేదని, ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం గ్రామ స్థాయిని నేతలు రప్పించి ప్రచారం చేయడం పట్ల పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, పార్టీలకు చెందిన నాయకత్వం తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని చైర్మన్ పీఠాన్ని కైవాసం చేసుకునేందుకు ఇరువురు పార్టీల నేతలు పడరాని పాట్లు పడుతున్నారు.ఇంకా ప్రచారానికి మూడు రోజులు గడువు ఉండడంతో నేతలు వార్డులలో ప్రచారాన్ని వేగం పెంచారు.ఏది ఏమైనప్పటికీ మూడు పార్టీల నేతలు మాత్రం వార్డులో ప్రచారం చేసుకుంటూ పోతున్నారు. అగ్రనేతలు ఇప్పటివరకు ఎవరు కూడా ప్రచారానికి రాలేదు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**– చిన్న చల్మెడ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ**



మునిపల్లి, జనవరి 06 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చేల్మెడ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ తెలిపారు. శు క్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు తాటిపల్లి రామ్ రెడ్డి, పెద్ద గోపులారం, గొర్రె గట్టు మాజీ ఎంపీటీసీ పాండు ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రుద్ర గాయత్రీ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారంతో గ్రామంలో మహిళా సంగం భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అలాగే రూ.5 లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. చిన్న చల్మెడ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, నాయకులు గుడ్డు పటేల్ , సంగమేశ్వర్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, యూత్ అధ్యక్షులు అఖిల్, మైనార్టీ అధ్యక్షులు జావిద్, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ఏ ఈ మౌనేష్ , మాజీ సర్పంచ్ గాజుల బాల కిష్టయ్య, చిప్ప అన్జప్ప పాల్గొన్నారు.

# 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించండి



**– గజ్వేల్ సేవాదళ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి**

తూప్రాన్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి): తూప్రాన్ మున్సిపల్ రెండో వార్డు అభ్యర్థి కొక్కొండ దీపక్ రెడ్డిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని గజ్వేల్ నియోజకవర్గం సేవా దల్ అధ్యక్షులు తాడూరు కృష్ణారెడ్డి తెలిపారు. తూప్రాన్ మున్సిపా లిటీలోని 2వ వార్డు ఇంచార్జ్ గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాడూరి కిష్టారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దీపక్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి వార్డు ప్రజలకు వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కొత్తపల్లి నర్సింగరావు, దోమలపల్లి కృష్ణ, మామిడి వెంకటేష్, రాజు, లచ్చిరెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటేష్, సర్గం శ్రీకాంత్ పాల్గొన్నారు.



## జమ్ములమ్మ ఆలయానికి వెండి కిరీటాన్ని అందజేసిన డాక్టర్ నర్మద రాజశేఖర్ రెడ్డి

గద్వాల టౌన్ ఫిబ్రవరి6 జనంసాక్షి
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయంలో అమ్మ హాస్పిటల్ డాక్టర్ నర్మద రాజశేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి జమ్ములమ్మ అమ్మవారికి వెండి కిరీటాన్ని ఆలయ ఈఓ పురేందర్ సమక్షంలో అందజేశారు.ఈ మేరకు అమ్మవారి ఉత్సవాల సందర్భంగా జమ్ములమ్మ అమ్మవారికి,పరశురాముడు కు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.

## 49వ డివిజన్ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి అవకాశం ఇవ్వండి

**ప్రసన్న ఆనంద్ గౌడ్**



మహబూబ్ నగర్ టౌన్ ఫిబ్రవరి 06 (జనం సాక్షి ):
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రసన్న ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారు . "మరోసారి అవకాశం ఇవ్వండి" అని అన్నారు. డివిజన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని హామీ ఇస్తూ డివిజన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని హామీ ఇస్తూ, ప్రసన్న ఆనంద్ గౌడ్ గడప గడపకూ వెళ్లి ప్రజల దీవెనలు అందుకుంటున్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం కోసమే కొత్త విధానం



మెదక్/ రేగోడ్, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):
రేగోడ్ మండలంలో జరిగిన ఒక హత్య కేసులో బాధితుని నివాసంలోనే అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, రేగోడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ పోచయ్య బాధితుని ఇంటికి వెళ్లి ఫిర్యాదును నమోదు చేశారు. ఈ కొత్త విధానం ద్వారా బాధితులకు న్యాయం త్వరగా అందించడంతో పాటు, ప్రజలకు మరింత సానుభూతి, బాధ్యతతో కూడిన పోలీసింగ్ సేవలు అందించబడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర సీఐడీ శాఖ ప్రజల కోసం మరింత సులభతరం, బాధితులకు అనుకూలమైన పోలీసింగ్ సేవలను అందించేందుకు కొత్త సిటిజన్ సెంట్రిక్ సిస్టమ్‌ను జనవరి 27 నుండి ప్రారంభించారు. ఈ విధానం ద్వారా ముఖ్యంగా పోక్సో కేసులు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు వంటి సున్నితమైన కేసుల్లో, బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా తమ నివాసం లేదా తమకు అనుకూలమైన ప్రదేశంలోనే ఫిర్యాదు నమోదు చేసుకునే సౌకర్యం కలుగుతుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బాధితులపై ఉన్న మానసిక ఒత్తిడిని తగ్గించడం, పోలీస్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమని పోలీసు అధికారులు తెలిపారు.